VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 8 సంచిక : 331
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
ఆదివారం 13 ఏప్రిల్ 2025

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా చాటాయి: సీఎం చంద్రబాబు

● నేడు ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్ ● ఫస్టియర్ లో 70 శాతం ఉత్తీర్ణత ● సెకండియర్ లో 83 శాతం ఉత్తీర్ణత ● ప్రభుత్వ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్న సీఎం చంద్రబాబు

**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలో ఇవాళ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో నిరాడంబరంగా, చెప్పిన సమయానికే ఇంటర్ ఫలితాలను వెలువరించారు. ఫస్టియర్ విద్యార్థుల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండియర్ విద్యార్థుల్లో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్దిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ




జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

## 'వనజీవి' రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాము

● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి,కలంకౌంటర్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ 'వనజీవి' రామయ్య గారు కన్నుమూశారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా ను. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియ చేసేందుకు రామయ్య గారు పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చద నం పెంచడానికి రామయ్య గారు, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛ మైన పర్యావరణాన్ని అందిస్తుంది. రామయ్య కి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు. రామయ్య గారు స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృషి చేయడం తోపాటు... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తాము. 'వనజీవి' రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

# ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా.. పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూత

**ఖమ్మం,కలంకౌంటర్ :** ప్రముఖ సామాజిక కార్యకర్త, జీవితమంతా మొక్కలు నాటేందుకే గడిపిన ప్రకృతి ప్రేమికుడు 'వనజీవి' రామయ్య(85) ఇక లేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం వేకువజామున గుండెపోటుతో కన్నుమూశారు. కోటికి పైగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో రామయ్య చేసిన కృషికిగానూ కేంద్ర ప్రభుత్వం ఆయన్ని పద్మశ్రీ పురస్కారం ఇచ్చి సత్కరించింది. దరిపల్లి రామయ్య స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం. ఇక్కడే ఐదో తరగతి దాకా చదువుకున్నారు కూడా. ఆ సమయంలో మల్లేశం సర్ చెప్పిన మొక్కల పెంపకం పాఠాలు రామయ్యను బాగా ప్రభావితం చేశాయి. ఆపై పంటపొలాల కోసం చిన్నతనంలోనే రెడ్డిపల్లికి రామయ్య కుటుంబం మకాం మార్చింది. మల్లేశం సర్ పాఠాల స్ఫూర్తితో తన ఇంటిలోని 40 కుంటల స్థలంలో ఇల్లు పోను మిగతా జాగలో చెట్లు నాటి వాటిని ప్రాణప్రదంగా పెంచారు. అక్కడి నుంచి.. దశాబ్దాలపాటు రోడ్ల పక్కన ఖాళీ స్థలం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ స్థలాలు, దేవాలయాలు.. ఇలా ఒకటేమిటి ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం రామయ్యకు నిత్యకృత్యమైంది. వృత్తిరీత్యా కుండలు చేస్తూ, పాలు అమ్ముతూ ప్రవృత్తి రీత్యా వనపెంపకానికి అవిశ్రాంతంగా కృషి చేశారాయన.

**మనవళ్లకు మొక్కల పేర్లు!** వనజీవి రామయ్యకు భార్య జానకమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. విశేషం ఏంటంటే.. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టాడు. ఒకామె పేరు చందనపుష్ప. ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు వనజీవి రామయ్య.





**అలసిపోని వనజీవి..** ఆయన యువతరం నుంచి నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా దర్శనమిస్తున్నాయి. ఎండకాలం వచ్చిందంటే రామయ్య అడవుల్లోనే ఎక్కువ సమయం గడుపుతుంటారు. వయసు మీదపడుతున్నా కూడా అడవుల వెంట తిరుగుతూ వివిధ రకాల విత్తనాలను సేకరించేవారు. వాటన్నింటిని బస్తాల్లో నింపి ఇంటి దగ్గర నిల్వచేసేవారు. అందులో ఎవరికీ తెలియని చెట్ల విత్తనాలే ఎక్కువగా ఉండేవి. తొలకరి చినుకులు పడగానే మొక్కలు నాటే కార్యక్రమంలో మునిగిపోయేవారు. తాను మొక్కలను పెంచడం మాత్రమే కాదు.. పదిమందికి విత్తనాలు పంచి పెంచమని సూచించారు. బంధువుల ఇళ్ళలో పెళ్ళిళ్ళకు వెళ్ళినా సరే మొక్కలను, విత్తనాలను బహుమతులుగా ఇచ్చి పెంచమని ప్రోత్సహించేవారు. ఆ మధ్య ఆయనకు ఓ యాక్సిడెంట్ అయ్యింది. ఆ వాహనదారుడిని శిక్షించే బదులు అతనితో వంద మొక్కలు నాటించాలని పోలీసులను ఆయన కోరారు. అలాగే.. రైతు బంధు, దళిత బంధులాగా హరిత బంధు కూడా ఇప్పించాలంటూ బీఆర్ఎస్ హయాంలో ఆయన ఓ విజ్ఞప్తి కూడా చేశారు.

**సీఎం రేవంత్ సహా ప్రముఖుల సంతాపం..** పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. "ప్రకృతి పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన

- 3లో

# మంత్రిని కలిసిన మహాసభ అధ్యక్షుడు









**విజయవాడ,కలంకౌంటర్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం పరిధిలో ఆర్యవైశ్య యాత్రీకులకు ఉపయోగపడేలా నిత్యాన్న సత్రం నిర్మించే విషయం విజయనగరం జిల్లా ఆర్యవైశ్య నాయకులతో కలిసి రాష్ట్ర మంత్రి టి జీ భరత్ ను కలిసి చర్చించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు!

- ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల
- ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత
- మంత్రి నారా లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు

- 2లో



## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా





**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా. మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శనివారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్న హరీష్ కుమార్ గుప్తా. ఆలయానికి విచ్చేసిన డిజిపి హరీష్ కుమార్ గుప్తాను దేవస్థానం ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు , వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ అర్చక స్వాములు సతీష్ శర్మ ఆలయ సిబ్బంది పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ముందుగా హరీష్ కుమార్ గుప్తా స్వామివారి నాగ పుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు అనంతరం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు వేద పండితులు దేవస్థానం ఆలయ డిప్యూటీ కమిషనర్ , కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా దంపతులకు స్వామివారి పట్టు వస్త్రాలు తోపాటు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్నెంట్ బొప్పన సత్యనారాయణ, మధుసూదనరావు కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ,అవనిగడ్డ డి.ఎస్.పి విద్య శ్రీ, చల్లపల్లి సిఐ ఈశ్వరరావు , చల్లపల్లి ఘంటసాల ఎస్సైలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కి గెజిటెడ్ నోటిఫికేషన్ ఇచ్చి స్టాఫ్ ను నియమించండి

**మోపిదేవి,కలంకౌంటర్ :** మండల కేంద్రమైన మోపిదేవి గ్రామంలో స్వయంభూగా కొలువు దిగిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దంపతులు దర్శించుకున్నారు. సందర్భంగా పెదప్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెళ్ల శరత్ చంద్రబాబు డిజిపి హరీష్ కుమార్ గుప్తా తో మాట్లాడుతూ తో మోపిదేవి లో పోలీస్ ఔట్ పోస్టు ను కట్టారని, కానీ దీనికి గెజిట్ నోటిఫికేషన్ రాలేదని, పూర్తిస్థాయిలో స్టాఫ్ కూడా ఇక్కడ లేరని తెలిపారు. మోపిదేవి ఓపి పోలీస్ స్టేషన్కు గేజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ గా ఏర్పాటు చేయాలని అలాగే పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని డిజిపిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు.



# పరామర్శ..





**దెందులూరు,కలంకౌంటర్ :** జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఇటీవల కన్నుమూసిన జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అత్తయ్య ఘంటా అచ్చమాంబ. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం సత్యవోలులో జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అచ్చమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# చేబ్రోలు కిరణ్ పై చర్యలు తీసుకోవాలి



**అత్తిలి,కలంకౌంటర్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన సతీమణి వైయస్ భారతి ల పై వ్యక్తిగతంగా జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిన ఐటిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అత్తిలి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిన మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..

# జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ..




**ఒంగోలు,కలంకౌంటర్ :** సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు మహిళ పోలీస్ స్టేషన్ కు నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన వి.వి. రమణ కుమార్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. మహిళా/పిల్లలు సంబంధిత కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శక్తి యాప్ పై మహిళలు , విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని , ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల డిఎస్పీకి పలు సూచనలు చేశారు.

# వినూత్న ఆలోచనలతోనే సమస్యలకు పరిష్కారం



**గానుగ పాడు (తిరువూరు రూరల్),కలంకౌంటర్ :** విద్యార్థులు మూస పద్ధతిని అనుసరించకుండా వినూత్న ఆలోచనలు చేస్తేనే భవిష్యత్తులో వారు సమాజంలో నెలకొన్న సమస్యలకు తగు పరిష్కారం చూపగల్గుతారని పల్లె సృజన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బ్రిగేడియర్ పోగుల గణేశం అన్నారు. శనివారం చిన్న శోధయాత్రలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగ పాడును సందర్శించి ఆయన మాట్లాడారు. పల్లెలను సందర్శించి, వాటిల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి వినూత్న పద్ధతులను సూచించడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన తెలిపారు.సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా 2011నుండి తమ సంస్థ పని చేస్తుందని ఆయన తెలిపారు. పాఠశాల హెచ్.ఎం జి. ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు సాయిరాం, రాం ప్రదీప్, రామారావు, సుదర్శన్,సాంబశివరావు, వెంకటేశ్వర్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో 'ఎంజేపీ' ప్రభంజనం

● సెకండ్ ఇయర్ లో 98 శాతం ● ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు.. ● 1,578 మంది విద్యార్థులు ఉత్తీర్ణత ● ఫస్ట్ ఇయర్ 92.40 శాతం ఫలితాలు రాక ● మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది విద్యార్థులు హాజరు ● 1,779 మంది ఉత్తీర్ణత ● ఫస్ట్, సెకండియర్ కలిపి 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్ ● సెకండియర్ ఇయర్ లో 7 కళాశాల్లో వంద శాతం ఫలితాలు ● ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాల్లో హండ్రెడ్ పర్సంటేజీ ● రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు కంటే ఎంజేపీ ఫలితాలే అత్యుత్తమం ● ప్రభుత్వ పరిధిలోని రెసిడెన్షియల్ కళాశాల్లోనూ ఎంజేపీదే అగ్రస్థానం ● ఫలితాలపై మంత్రి సవిత హర్షం ● అధ్యాపకులకు, విద్యార్థులకు మంత్రి అభినందనలు



**అమరావతి,కలంకౌంటర్ :** ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన విషయం విధితమే. ఈ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్స్ సాధించాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాభాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైపీసీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు.

**2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్..** ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలలకు చెందిన విద్యార్థులంతా ఫస్ట్, సెకండ్ ఇంటర్ లో వంద శాతం మేర ఉత్తీర్ణులయ్యారు.

**ఇంటర్ సెకండ్ లో 7 కళాశాలలో వంద శాతం రిజల్ట్..** ఇంటర్ సెకండ్ ఇయర్ లో 18 కళాశాలలకు గాను 7 కళాశాలల్లో వంద శాతం మేర ఫలితాలు వచ్చాయి. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు హాజరైన కోట(బాలురు), గుడిబండ(బాలికలు), బేతమచర్ల(బాలురు), నెరవాడ(బాలికలు), సోడం(బాలురు), దొరవారిసత్రం(బాలురు), నెల్లిమర్ల(బాలికలు)కు చెందిన ఎంజేపీ జూనియర్ కళాశాలల విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

**ఫస్ట్ ఇంటర్ లో 2 కళాశాలల్లో వంద శాతం ఫలితాలు..** ఫస్ట్ ఇంటర్ లో రెండు ఎంజేపీ కళాశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు హాజరైన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

**రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అత్యుత్తమం..** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

**ఎంజేపీ బీసీ విద్యార్థుల సత్తా...** రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఏపీఆర్జేసీ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలు పరిశీలిస్తే...ఎంజేపీ బీసీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. సెకండ్ ఇంటర్ లో ఎంజేపీ బీసీ కళాశాలలు 98 శాతం మేర ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచాయి. ఏపీఆర్జేసీ 96 శాతం, సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలు 94 శాతంతో రెండు మూడు స్థానాల్లో నిలిచాయి. ఏపీ ట్రైబల్ ఫెల్ఫేర్ రెసిడెన్షియల్ 91 శాతం, కేజీబీవీలు 84 శాతం, మోడల్ స్కూళ్లు 82 శాతం, ప్రభుత్వ కళాశాలలు 69 శాతంతో తర-ువాత స్థానాల్లో నిలిచాయి.

**మంత్రి సవిత అభినందనలు..** ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ కళాశాలు ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలు వంద శాతం ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ సెకండియర్ లో 7 కళాశాలలు, ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాలల విద్యార్థులు వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా ఇంటర్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె ఆనందం వ్యక్తంచేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ అధ్యాపకులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి, విద్యార్థులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు!

● ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
● పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల
● ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత
● మంత్రి నారా లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు



**అమరావతి,కలంకౌంటర్ :** ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు ధీటుగా తీర్చిదిద్దుతామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.

**పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల..** ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లలో ఎన్నడూలేని విధంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో గత పదేళ్ల కంటే రికార్డు స్థాయిలో ఈ ఏడాది అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షల్లో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో అత్యధికంగా 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు మొత్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు చూసుకుంటే గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో రికార్డు స్థాయిలో అత్యధికగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాల పరంగా చూసుకుంటే ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 34శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 55శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత..** ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ గత పదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విషయానికి వస్తే ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**మంత్రి లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు..** విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. ఫలితంగా రికార్డు స్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వైసీపీ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ రద్దు చేసింది. నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం జరిగింది. ఐదేళ్ల తర్వాత 2024 ఏడాదిలో 217 మంది ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. 2024 ఏడాది అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్ మెంట్ చేయడం జరిగింది. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించడంతో పాటు విశ్లేషించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచడం జరిగింది. వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించి వెనుకబడిన విద్యార్థులను కేటగిరీలుగా విభజించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించి వారికి వెన్నుదన్నుగా నిలవడం జరిగింది. మూడు పేరెంట్ టీచర్ మీటింగ్ ల నిర్వహణతో పాటు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న సిలబస్ పై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరిగింది. టేక్ కేర్ వ్యవస్థను ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలు, అటెండెన్స్ బాధ్యతలను అప్పగించడం జరిగింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ కాలేజీల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణ శాతం గణనీయంగా పెరిగింది.

# మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం హైటెక్స్ లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న "ఫుడ్ ఏ ఫెయిర్" రెండో ఎడిషన్ బ్రోచర్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆహార ఉత్పత్తి దారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటీ, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు.

# టెట్ నోటిఫికేషన్

**తెలంగాణ,కలంకౌంటర్ :** తెలంగాణ టెట్ నోటిఫికేషన్? విడుదలైంది. జూన్ 15 నుంచి జూన్ 30 మధ్య తెలంగాణలో టెట్ నిర్వహించనున్నట్లు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్?మెంట్ ప్రకటించింది. ఏప్రిల్ 15న పూర్తి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తెలిపారు.


# 'అంబేద్కర్ జయంతి' సందర్భగా "పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం" రద్దు

● జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్ :** డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14న శెలవుగా ప్రకటించినందున జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ విజ్ఞప్తి చేసారు.

# అయ్యప్ప స్వామి బొమ్మతో బంగారు లాకెట్లు



**శబరిమల,కలంకౌంటర్ :** మలయాళ నూతన సంవత్సరం విషు పర్వదినం సందర్భంగా ఈ నెల 14 నుంచి స్వామి అయ్యప్ప స్వామి బొమ్మతో బంగారు లాకెట్లు భక్తులకు అందుబాటులోకి రానున్నాయి. ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు వివరాల ప్రకారం 1, 2, 4, 8 గ్రాముల బరువు గల బంగారు లాకెట్లను www.sabarimalaonline.org ద్వారా ఆన్లైన్లోనూ మరియు శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద విక్రయిస్తారు.

# ఇంటర్ ల్లో మెరుగైన ఫలితాలు సాధించిన బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. శనివారం విడుదలైన ఈ ఫలితాల్లో ఇంటర్మీడియట్ ద్వితీ-య సంవత్సరం ఫలితాల్లో తెలుగు ,భౌతిక శాస్త్రం ,రసాయన శాస్త్రం బోటనీ ,జువాలజీ ,మ్యాథ్స్ సబ్జెక్టులలో తమ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించినట్లు శనివారం సాయంత్రం కళాశాల ప్రిన్సిపాల్ ఎం జ్యోతి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో ఏ పరాతున్నిసా ఎనిమిది వందల అరవై ఏడు మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో షకీనాబీబీ 470 కి 460 మార్కులు సాధించి మొదటి సంవత్సరంలో మొదటి స్థానంలో నిలిచారు .ఫిజిక్స్ కెమిస్ట్రీలలో ఈ విద్యార్థిని నూరు శాతం మార్పులు సాధించింది. ఐ సి ఈ సి గ్రూపులో బి హేమశ్రీ వాణిజ్యశాస్త్రంలో 97 మార్కులు. రెండవ సంవత్సరం సీఈసీ గ్రూపులో పి హాసిని అర్థశాస్త్రంలో 97 మార్కులు, డి భార్గవి వాణిజ్యశాస్త్రంలో 98 మార్కులు సాధించి కళాశాలకు వన్నె తెచ్చారు ద్వితీయ సంవత్సరం సిఇసి గ్రూపులో డి భార్గవి 500 కు గాను 450 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం జ్యోతి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎం జ్యోతి అధ్యాపకులు అభినందించారు.

# ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ఎనలేనిది - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్ :** ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోను, శాంతిభద్రత పరిరక్షణలోను సిసి కెమెరాల పాత్ర ఎన లేనిదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ప్రజల భద్రతలో సిసి కెమెరాల పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను చేధించుటలోను సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పబ్లిక్ మరియు ప్రైవేటు స్థలాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుతో చోరీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. ఒకవేళ నేరం జరిగితే నేరం జరిగిన తీరును సిసి కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజులు పరిశీలించి, వాటి ఆధారంగా కేసుల దర్యాప్తు చేపట్టడం, నేరస్థులను గుర్తించి, ఆయా కేసులను ఛేధించే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో సిసి ఫుటేజులు ఆధారంగా సాక్ష్యాల సేకరణకు, కూడా కార్యాలయాల్లో, వ్యాపార లావాదేవీల్లో పర్యవేక్షణకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. పాఠశాలలు, విద్యాలయాలు, ఆసుపత్రుల్లోను, ముఖ్య కూడళ్ళలోను, మాట్లాడుతూ ఆ వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్లులో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వలన ప్రజల భద్రతకు భరోసా లభిస్తుందన్నారు. మత కలహాలను, దొంగతనాలను నియంత్రించుటలో భాగంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అదే విధంగా దేవతామూర్తులు, దేశ నాయకుల విగ్రహాల భద్రతకు సిసి కెమెరాల పర్యవేక్షణ నుంచి అవసరమన్నారు. కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు, అపార్టుమెంటు వాసులు, ప్రార్ధన మందిరాల యజమానులకు వివరించి, ప్రజల భద్రత దృష్ట్యా స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించేందుకు మహిళా పోలీసుల సేవలను వినియోగించుకోవాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో నూతనంగా 3000 సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేసుకొని, ఇప్పటి వం-కు జిల్లా వ్యాప్తంగా స్థానికుల సహకారంతో 2125 సిసి కెమెరాలను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటు ప్రక్రియను ఆయా సబ్ డివిజను అధికారులు ప్రతీరోజూ పర్యవేక్షించాలని విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జిభవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు.







**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ V301A,V302A,V303A వాసవి అకాడమీ ఆఫ్ లీడర్ షిప్ ట్రైనింగ్ లో పాల్గొన్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుళ్ళ రామక్రిష్ణ.చిత్రంలో ఆగిరి వెంకటేష్ తదితరులు ఉన్నారు.**

–బెంగుళూరు,కలంకౌంటర్ :

# సమీక్ష




**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు సర్కిల్ క్రైమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. దీనిలో పాత కేసులు, సీసీ కెమెరాలు ఏర్పాటు, పాత అరెస్టులు విషయం చర్చించి అందరికీ చెప్పడం జరిగింది.

# మజ్జిగ పంపిణీ







**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జంగాల మురళీకృష్ణ,సెక్రటరీ. నాళ్ళ సురేంద్ర,ట్రెజరర్ పీవీ రావు ,వాసవి సేవాదళ్ చైర్మన్. దోసపాటి రవికుమార్,. పి ఆర్ ఓ నాళ్ళ సుధాకర్ ,గుడిమెట్ల రాము,బొడ్డు శ్రీను,జవ్వాజి సాయికృష్ణ ,దోసపాటి శ్రీనివాస్ ,గార్లపాటి లక్ష్మీకాంత్, జంగాల సత్యసాయి భార్గవ్ శంకర్.,బొడ్డు సుధాకర్, కొత్త గుండ్ల జనార్దన్ రావు. , దారారా రాంబాబు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**కంభం (ప్రకాశం జిల్లా),కలంకౌంటర్ :** లికంభం మండలం కందులపురం గ్రామంలో కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, విజయశాంతి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరు అయి నూతన వధూవరులు స్వర్ణలత, అశోక రెడ్డి లను ఆశీర్వదించిన మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు..

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

● దళిత జేఏసీ నాయకుల పిలుపు

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈ నెల 14వ తేదీ సోమవారం దళిత జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని మచిలీపట్నం పరిసరప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను నాయకులు శనివారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో ఉన్న ఎస్ కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 గంటల నుంచి విజయవాడ హెల్ప్ సూపర్స్పెషాలిటీ ఆస్పత్రికి చెందిన వైద్యులు హాజరై రోగులకు వైద్య పరీక్షలు నిర్వహింస్తారన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. గుండె వ్యాధులకు సంబంధించి ఈసీజీ, ఎకో పరీక్షలను ఉచితంగా చేయటం జరుగుతుందన్నారు. నరాలు, దంత, కంటి, మధుమేహం, బీపీ తదితర వ్యాధులకు చికిత్సలు చేయటం జరుగుతుందన్నారు. తల, వెన్నునొప్పులు, మెదడు వాపు, మూర్ఛ వ్యాధి, మెదడులో రక్తస్రావం, రక్తం గడ్డ కట్టడం, మెదడులో కణితులు, మెడ, వెన్ను పూస సమస్యలు ఉన్నవారికి ప్రత్యేక వైద్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు జక్కుల ఆనంద్బాబు(జాని), జిల్లా కార్యదర్శి బేతపూడి రవి, జేఏసీ నాయకులు వంపుగడవల చౌదరి, చిట్టూరి యువరాజు, , కొడమంచిలి చంద్రశేఖర్, దోవారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా.. పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి రామయ్య గారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసిన వ్యక్తి పద్మశ్రీ రామయ్య గారు. వారి మరణం సమాజానికి తీరని లోటు, కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి.పర్యావరణ రక్షణకు పాటుపడుతూ తన జీవితాన్ని అంకితం చేసిన రామయ్య గారి ఆత్మకు నివాళి. వారు సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శం అని ఒక ప్రకటన విడుదల చేశారు.

**ప్రచార సాధనాలు..** ప్లాస్టిక్ డబ్బాలు, విరిగిపోయిన కుర్చీలు, ప్లాస్టిక్ కుండలు, రింగులు.. ఇలా ఆయన తన హరితహారం ప్రచారానికి సాధనాలుగా ఉపయోగించుకోనంటూ వస్తువు లేదు. వాటికి తన సొంత డబ్బులతో రంగులు అద్ది.. అక్షరాలు రాసి తలకు ధరించేవారు. అలా.. తను ఎక్కడికి వెళ్లనా మొక్కల పెంపకంపై అవగాహన కలిగించడం ఆయనకంటూ దేశవ్యాప్తంగా ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టింది. ఎక్కడ ఏ కార్యక్రమాలు జరిగినా "వృక్షోరక్షతి రక్షిత" అని రాసివున్న ప్లకార్డుల ను తగిలించుకుని ప్రచారం చేసేవారాయన. అడిగిందే ఆలస్యం.. 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా వివరించేవారాయన.

**అవార్డులు, పాఠంగా రామయ్య జీవితం..** కోటికి పైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005 సంవత్సరానికి సెంటర్ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి వనమిత్ర అవార్డు ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు దక్కింది. సాక్షి మీడియా సంస్థ సైతం ఆయన సేవలకుగానూ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. ఇక.. మహారాష్ట్ర ప్రభుత్వం వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. మరోవైపు.. తెలంగాణ 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో వనజీవి కృషిని పాఠ్యాంశంగా పిల్లలకు బోధిస్తున్నారు.

# ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నిర్వహించిన ప్రజాదర్బార్






**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. స్థానిక సమస్యలపై ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యేకు, పజలు వినతులు అందించగా.. ఆ సమస్యల పరిష్కారం కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని తన నివాసం వద్ద నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ లో స్థానిక ప్రజల నుంచి మొత్తం 49 వినతులు రాగా.. ఆ వినతుల్లో మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి 15 వినతులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక వినతి, టిటిడికి సంబంధించి తొమ్మిది, పోలీసు శాఖకు సంబంధించి రెండు, విద్యుత్ శాఖకు సంబంధించి నాలుగు, సిఎంఆర్ ఎఫ్ కు సంబంధించి ముగ్గురు ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందించారు. మిగిలిన వాటిలో అవుట్ సోర్సింగ్ లో జాబ్ లు, కళాశాలల ఫీజు తగ్గింపులకు సంబంధించినవి ఉన్నాయి. వచ్చిన వినతులను వేరుపరిచి, ఆయా శాఖలకు.. ప్రజల నుంచి వచ్చిన వినతులను మొదటి ప్రాధాన్యత కింద పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, విద్యుత్ శాఖ ఏఈ రజనీ, సచివాలయం ఉద్యోగులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.








**సి ఐ ఐ ఇండియన్ వుమెన్ నెట్ వర్క్ ఎపి చాప్టర్ 2025బి2026 సంవత్సరానికి కొత్త ఆఫీస్ బేరర్ ల సమావేశం లో పాల్గొన్న కార్పొరేషన్ కమిషనర్ ఎన్ మౌర్య.**

–తిరుపతి,కలంకౌంటర్ :



## వివాహ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు







**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు కుమారుడు నిహార్ - నర్మదల నిశ్చితార్థానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .









**అఖిల భారత శ్రీ వాసవి పెనుగొండ ట్రస్ట్ ఆలయ పీఠాధిపతి బాల స్వామీజీ ఆధ్వర్యంలో తిరుమల ఆస్థాన మండపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి గానామృతం నిర్వహించారు.**

-తిరుమల,కలంకౌంటర్

## బంటుమిల్లి లో భారీఅన్న సమారాధన





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి పొట్టి శ్రీరాములు వీధి సంత మార్కెట్ లో గల శ్రీ కోదండ రామాలయం వద్ద శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా జరిగిన సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గ్రామమం లో ఈ భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది .ఈ అన్న సమాధానలో దాదాపు 2000 మంది భక్తులు సమారాధన ప్రసాదం భుజించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శ్రీ కోదండరాముని, సీతమ్మవారిని దర్శించి అన్న సమారాధనలో పాల్గొన్నారు.


కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..

సెల్ : 9346935672


## జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకులు సాధించిన లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు



మట్టా గాయత్రి వృత్తి విద్యా కోర్స్ 1000/988



ఏ. బాల త్రిపుర సుందరి ఎంపీసీ 1000/980

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కార్పొరేట్ కళాశాలకు దీటుగా మచిలీపట్నం ప్రభుత్వాలు లేడీ యాంప్తుల్ జూనియర్ బాలికల కళాశాల నుండి వృత్తి విద్యకోర్స్ లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం లో 1000 కి 988 మార్కులను మట్టా గాయత్రి, జనరల్ ఎం. పి. సి లో ఏ. బాల త్రిపుర సుందరి 1000కి 980 మార్కులు సాధించి జిల్లా ప్రభుత్వ కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. నేటి ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించి కళాశాల కీర్తిని జిల్లా స్థాయిలో ఎగరవేసిన ఇద్దరు విద్యార్థినిలను కళాశాల మేనేజ్మెంట్ కమిటీ మాజీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు సభ్యులు లంకి శెట్టి బాలాజీ, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, పి అనురాధ అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి సుందర్ లక్ష్మి ఆధ్వర్యంలో అధ్యాపకులు చేసిన కృషి ఫలితంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 75.3% ఇంటర్ రెండవ సంవత్సరంలో 91.5% ఉత్తీర్ణులు సాధించి గత సంవత్సరాల్లో ఉన్న రికార్డును బ్రేక్ చేడం జరిగిందని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి పి. సాల్మన్ రాజు పర్యవేక్షణలో మచిలీపట్నం లేడీ కళాశాలలో విద్యా ప్రమాణాలు బాగా పెరిగినట్లు వారు తెలియజేశారు.. ప్రభుత్వపరంగా ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు రికార్డులు మధ్యాహ్న భోజన పథకం ఉచితంగా ఏర్పాటు చేశారని ఫీజు 3000 రూపాయలు కూడా తీసివేసినట్లయితే చదువుకునే విద్యార్థినిల సంఖ్య పెరుగుతుందని అన్నారు.. పదవ తరగతి పూర్తి చేసుకునే పేద విద్యార్థులకు ఈ కళాశాల హాలో మంచి అవకాశాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

## ప్రతిభ కలిగిన వ్యక్తులను సన్మానించడం అభినందనీయం - ప్రముఖ వైద్యులు శరత్ బాబు



**విజయవాడ,కలంకౌంటర్ :** ప్రతిభ కలిగిన వ్యక్తులను గుర్తించి వారిని సత్కరిస్తున్న తేజ ఆర్ట్స్ నిర్వాహకులు అభినందనీయు లని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి. శరత్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి విజయవాడ లోని హనుమంతరాయ గ్రంధాలయంలో తేజ ఆర్ట్స్ 25వ వార్షికోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.తేజ ఆర్ట్స్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు మూర్తిరాజు, సాంబశివరావు లు కష్టపడి 25 సంవత్సరాలుగా సంస్థను నడుపుతున్నారంటే దానికి అనుభవం కావాలన్నారు. కార్యక్రమ నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సీనియర్ జర్నలిస్ట్, సినినటుడు అజయ్ నారగాని మాట్లాడుతూ నిర్వాహకుడు సాంబశివరావువివిధ రంగాలకు చెందిన వ్యక్తులలోని టాలెంట్ ను గుర్తించి వారిని సత్కారించడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన వైద్యులు పండిత గానుగల యుగంధ్రాచార్య,కౌతావరపు రవీంద్ర, పారా రమేష్ బాబు, ప్రసాదరరావు, బుర్రి సుధాకర్, షేక్ షకీలా, శివనాగరాజు, పెంద్రాల పుల్లయ్య, కోటేశ్వరి, కోటిరెడ్డి, చంద్రశేఖర్, శ్రీనాద్రెడ్డి, సుజనా, గోపాల్నాయక్, వెంకటనారాయణ, గుళ్ల నారాయణరావు, సునీల్, సత్యనారాయణ, కోగంటి సత్యం, కాకుల మల్లికార్జున యాదవ్, మాలిని, వెంగలరావు యాదవ్, వెంకటేశ్వరావు, అజయ్ నారగాని, సుంకర కృష్ణమూర్తి, బండారు నరసింహారావు, పందిరి క్రిష్ణలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రముఖులు అందరు సాంబశివరావు ను సత్కరించారు.

## లౌకికప్రజాస్వామ్య పరిరక్షణకై కదలిరండి




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సిపిఐ దేశవ్యాపిత ప్రచార ఆందోళన మార్చి 23 సర్దార్ భగత్సింగ్ వర్ధంతి నుండి ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు తలపెట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో స్థానిక రేవతి సెంటర్ నుండి కోనేరు సెంటర్ వం-కు కరపత్రములు పంచి కోనేరు సెంటర్లో సభ నిర్వహించారు.ఈ సభను ఉద్దేశించి జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాదు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి భారతదేశంలో అన్ని రంగాల్లోనూ తిరోగమనం వైపు పయనిస్తుందని దేశ ఆర్థిక వ్యవస్థబాగు చేయాలేనంతగా పతనమైనది అన్నారు నరేంద్ర మోడీ అధికారులకు వచ్చిన నాటికి డాలర్ 64 రూపాయలు ఉండగా నేడు అది 58 రూపాయలకుఎగ బాకిందని అన్నారు సభను నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్పు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ఎన్నిసార్లు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలుపెంచిందో లెక్క లేదన్నారు నరేంద్ర మోడీ అధికారములోకి వచ్చేనాటికి 55 రూపాయలు డీజీలు పెట్రోల్ 60 రూపాయలు వంటగ్యాస్ 450 రూపాయలు ఉండగా నేడు పెట్రోల్ 110 డీజిల్ 97 వంటగ్యాస్ 870 రూపాయలకు చేరడం వల్ల రవాణా రవాణా చార్జీల భారంపైబడి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు సీనియర్ నాయకురాలు దేవ భక్తుని నిర్మల మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలు కష్టంచేసిన తినడానికి తిండి లేక నరకయాతన అనుభవిస్తున్నారు అన్నారు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని మత సామరస్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఒ డుగు చైతన్య కుమార్ ఏఐటిసి పట్టణ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎర్రంశెట్టి ఈశ్వరరావు, మహిళా సమైక్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి, ఆర్టీసీ కార్గో యూనియన్ నాయకులు జి దుర్గారావు ,తు-

## ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**నరసరావుపేట,కలంకౌంటర్ :** ఈ నెల 20 న జరుగు ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ,యూట్యూబ్ ఛానెల్ ప్రతినిధులకు సన్మాన మహోత్సవ కార్యక్రమం ఆహ్వాన పత్రిక నిర్వహణ కమిటీ కన్వీనర్ బత్తుల మురళీ ఆద్వర్యంలో ఆవిష్కరణ చేశారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com